
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం 3 నవంబర్ 2026
పేజీలు : 8

మండల ప్రజల సమస్యల పరిష్కార వేదికగా
కాంగ్రెస్ పార్టీ కార్యాలయం.
మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు.



10

సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో
విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత



జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్లు, టీవీలను తప్పనిసరిగా స్విచ్ ఆఫ్ చేయాలి

పొదుపు చేసిన విద్యుత్తు ఉత్పత్తి చేసిన విద్యుత్తుతో సమానం

బీఈఈ స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ ఉపకరణాలను వినియోగించాలి

విద్యుత్ పొదుపుపై అధికారులతో ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించి, విద్యుత్‌ను పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్‌తో కలిసి విద్యుత్ పొదుపుపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్‌ను పొదుపుగా - మిగతా2లో



సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసికి
కేంద్ర బొగ్గు గనుల శాఖ
5 స్టార్ గుర్తింపు

9

మండలం లో పలు కుటుంబాలకు పరామర్శ
పరామర్శించిన మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

బోనకల్, నవంబర్ 2(ప్రజా జ్యోతి):



మండల పరిధిలోని రావినూతల,ముష్టికుంట్ల గ్రామం లో మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. రావినూతల మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ కాలుకు స్వల్పంగా గాయం కావడంతో వారిని పరామర్శించారు. అనంతరం ముష్టికుంట్ల గ్రామంలో షేక్.బాబు ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని వారిని పరామర్శించారు. అనంతరం బిఆర్ఎస్ కార్యకర్త బందం రంగ తండ్రి బందం జానకిరామయ్య దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటిసి బానోత్ కొండ, మండల నాయకులు పారా ప్రసాద్, మాజీ రైతు బంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్ , మండల నాయకులు గద్దల వెంకటేశ్వర్లు , మూడావత్ సైదా , ఇటికల శ్రీనివాస రావు, బందం నాగేశ్వరరావు, కాకాని శ్రీనివాస రావు, నజీర్ , యంగల కనకయ్య, చెల్లి ప్రసాద్ ,దొప్ప కృష్ణ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి మండలంలో ఘనంగా
సమాధుల ఆశీర్వాద పండుగ



9

తల్లిదండ్రులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి సత్ప్రవర్తన తో మెలగాలి.

ఆత్మల రక్షణకై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవ సోదరులు..

ఆర్.సి.యం చర్చి ఫాదర్ జి .ప్రవీణ్ కుమార్..

తల్లిదండ్రులు చిలుముల బిక్షం మరియు మంగమ్మ జ్ఞాపకార్థం..

పేదలకు పండు పంపిణీ చేసిన కుమారులు చెలుముల రమేష్, శ్రీనివాస్..

చింతకాని మండలని కరువు మండలంగా ప్రకటించాలి





సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన
పలు డిమాండ్లతో తాసిల్దార్ కి వినతిపత్రం

చింతకాని నవంబర్ 02ప్రజాజ్యోతి :: చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో పాటు అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీపీఐ చింతకాని మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, వృద్ధాప్య పింఛన్లను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్లను రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని, దళితబంధు పథకానికి గతంలో మంజూరైన రూ.15.50 కోట్లను 155 దళిత కుటుంబాలకు తక్షణమే అందించాలని కోరారు. 3,800 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 ఇవ్వాలని, విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని పేర్కొన్నారు.

పేదలకు తొమ్మిది రకాల నిత్యావసర సరుకులతో పాటు ప్రతి ఒక్కరికీ 12 కిలోల రేషన్ బియ్యం పంపిణీ చేయాలని, వెంకటాయపాలెం నుంచి కొదుమూరు వరకు ఉన్న 100 అడుగుల రహదారి విస్తరణను గ్రామాల్లో 50 అడుగులకు పరిమితం చేయాలని, చిన్నమండవ గ్రామంలో మున్నేరు నుంచి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. అనంతరం 11 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు ఏపూరి రవీంద్రబాబు పావులూరి మల్లికార్జున్ కూచిపూడి రవి,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు జిల్లా సమితి సభ్యులు పర్చా రామచంద్రరావు, నారపోగు హేమ,మండల సహాయ కార్యదర్శిలు మార్గం శ్రీను అబ్బూరి మహేష్ నాయకులు,పగిడిపల్లి ఏసు దొబ్బల వెంగళరావు పదిలం వెంకటనరసయ్య గోగుల ఆది గోగుల వెంకట్రావు హుస్సేన్ గుండ్ల బేబీ రాణి,బస్వాపురం సర్పంచ్ ఆవుల నరసింహారావు. తుపాకుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ వివాదంపై కలెక్టర్‌కు సీపీఐ ఫిర్యాదు

కౌన్సిలర్ల హక్కులకు భంగం కలిగించారంటూ ఆరోపణ..

మున్సిపల్, హౌసింగ్ శాఖలపై సమగ్ర విచారణకు డిమాండ్..



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పీవీఆర్ గార్డెన్‌లో అక్టోబర్ 31వ తేదీన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ సందర్భంగా చోటుచేసుకున్న వివాదంపై ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కు సీపీఐ ఖమ్మం రూరల్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో కలెక్టర్ దివాకర టిఎస్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఎదులాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీలో కాంగ్రెస్ నాయకులు వ్యవహరించిన తీరుతో కౌన్సిలర్ల హక్కులకు భంగం కలిగిందని సీపీఐ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే కాంగ్రెస్ నాయకులు అధికారుల వద్ద నుంచి ప్రొసీడింగ్ పత్రాలు తీసుకొని పంపిణీ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఎదులాపురం మున్సిపాలిటీ పర్యవేక్షణ, హౌసింగ్ శాఖ అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. వివాదానికి సంబంధించిన ఫొటోలు, వివిధ పత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనాల క్లిప్పింగులను ఆధారాలుగా కలెక్టర్‌కు సమర్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని పార్టీలకు, అర్హులైన ప్రజలకు సమానంగా అందాల్సి ఉండగా, ఒకే పార్టీకి చెందిన కార్యక్రమంగా వ్యవహరిస్తూ ఇతర పార్టీల నాయకులు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీపీఐ నాయకులు సమర్పించిన ఫిర్యాదును స్వీకరించిన కలెక్టర్, ఈ వ్యవహారంపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో

సిపిఐ పార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మిడి కంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు, వెంపటి సురేందర్, బానోతు రామకోటి, బూర నాగేశ్వరరావు, పగిళ్ల వీరభద్రం, బట్టు బాబు, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఏదులాపురం మున్సిపాలిటీ 28 వార్డు కౌన్సిలర్ దండి రంగారావు పాల్గొన్నారు.

మానవత్వానికి నిలువెత్తు ప్రతిరూపం డాక్టర్ మట్టా



సత్తుపల్లి అక్టోబర్02(ప్రజా జ్యోతి) మానవత్వానికి నిలువెత్తు ప్రతిరూపం డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అనటానికి ఏమాత్రం సంకోచం లేదని, నిదర్శనం ఫ్లైట్లో చోటు చేసుకుంది. ఢిల్లీలో తమ పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఫ్లైట్ ఎక్కిన తర్వాత,ఓ ప్రయాణికుడు అనారోగ్యానికి గురై ,అస్వస్థకు గురి అవ్వగా, గమనించిన రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా అతని దగ్గరకు వెళ్లి ,ఆయనను పరిశీలించి, అనారోగ్యానికి గురయ్యాడని తెలుసుకొని, వెంటనే ఎయిర్ హోస్టెస్ ను పిలిపించు కొని పలనా, పలానా మందులు కావాలని ఆమెకు తెలుపగా, ఆ మందులను తీసుకొచ్చింది. వెంటనే ఆ వ్యక్తికి వైద్యం అందించి కాపాడినాడు. ఈ విధంగా మానవత్వం చాటుకోవడంతో ,ఫ్లైట్లో ఉన్న వాళ్ళందరూ ఆయనను అభినందనలతో కొనియాడినారు.

ఓపెన్ జిమ్ పనులపై సమగ్ర విచారణ జరిపించాలి

రూ.4 లక్షల ఎంపీ నిధుల వినియోగంపై అనుమానాలు.. ప్రజావాణిలో ఫిర్యాదు.



రఘునాథపాలెం: ప్రజా జ్యోతి మండలంలోని పుటాని తండా గ్రామపంచాయతీలో ఎంపీ నిధుల కింద రూ.4 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన ఓపెన్ జిమ్ పనుల్లో అవకతవకలు జరగకుండా సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో అశోక్ కుమార్‌కు బానోత్ రమేష్ వినతిపత్రం అందజేశారు.ఓపెన్ జిమ్ పనులకు సంబంధించిన ఎస్టిమేషన్, సాంకేతిక అనుమతులు, పరికరాల కొనుగోలు ధరలు, నాణ్యత, జీఎస్టీ బిల్లులను పరిశీలించాలని కోరారు. మెజర్మెంట్ బుక్ (ఎంబీ)లో నమోదైన కొలతలను క్షేత్రస్థాయిలో వాస్తవ పనులతో పోల్చి తనిఖీ చేయాలని, ఫౌండేషన్, కాంక్రీట్ పనుల నాణ్యతను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే కాంట్రాక్టర్‌కు చేసిన చెల్లింపులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ, పనులు పూర్తయినట్లు ఇచ్చిన ధ్రువీకరణపై విచారణ జరపాలని కోరారు. సంబంధిత అధికారులతో కాకుండా స్వతంత్ర సాంకేతిక నిపుణులతో తనిఖీ చేయించి, నిధుల దుర్వినియోగం లేదా నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రికవరీ చేయాలని బానోత్ రమేష్ వినతిపత్రంలో పేర్కొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

బోనకల్ ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందజేసిన నాయకులు



బోనకల్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి): మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పలు డిమాండ్లతో సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెన్షన్ల పెంపు, ఉపాధి హామీ పథకం సమర్థవంతమైన అమలు, రైతుల సమస్యల పరిష్కారం, పేదలకు సంక్షేమ పథకాల అందజేతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రామారావు, మండల కార్యవర్గ సభ్యులు బొమ్మినేని నాగేశ్వరరావు, నాయకులు గుంపుల జయరాజు, వనమా అశోక్, గొల్లపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పి.సి.పి.ఎన్.డి.టి చట్టాన్ని జిల్లాలో కఠినంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం కలెక్టరేట్ ప్రజ్ఞ సమావేశ మందిరంలో గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్ అధ్యక్షతన జిల్లా స్థాయి బహుళ సభ్యుల సముచిత ప్రాధికార కమిటీ") సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. రామారావుతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994) అమలుపై క్రింది కీలక ఆదేశాలను జారీ చేశారు.జిల్లాలో ఎక్కడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా నిఘా పటిష్టం చేయాలని,నిబంధనలను ఉల్లంఘించి పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రులు, వైద్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు అన్నింటిలోనూ 'ఫారం-ఎఫ్' రికార్డులను పక్కాగా నిర్వహించేలా చూడాలని, ప్రతి గర్భిణీ స్కానింగ్ వివరాలను క్రమం తప్పకుండా సంబంధిత నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని,అనుమతి లేని,రిజిస్ట్రేషన్ గడువు ముగిసిన స్కానింగ్ యంత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని, జిల్లాలో స్త్రీ-పురుష లింగ నిష్పత్తిని మెరుగుపరచేందుకు,బాలికా భ్రూణహత్యలను పూర్తిగా రూపుమాపేందుకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని,సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో కొత్త స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ కోసం మొత్తం 15 దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ నిమిత్తం 10 దరఖాస్తులు, ఇతర మార్పులు-చేర్పుల కోసం 22 దరఖాస్తులు రాగా, వాటిని పరిశీలన అనంతరం నిబంధనల మేరకు పరిష్కరించాలని స్పష్టం చేశారు. రికార్డుల నిర్వహణలో లోపాలు గుర్తించిన 28 స్కానింగ్ కేంద్రాలకు నోటీసులు జారీ చేశామని, అలాగే నిబంధనలు పాటించని 02 కేంద్రాలపై జరిమానా విధించడం జరిగిందని తెలియజేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనింగ్) పారస్ కుమార్, కమిటీ సెక్రెటరీ పి. దేవి మానస, డీఎంహెచ్ఓ డా. రామారావు, ఏసీపీ సీసీఆర్బీ ఏ.నరసింహారావు,పీఓ ఎంహెచ్ఎన్ డా.ఎల్.వేణుగోపాల్ రెడ్డి, 'జాగృతి' స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు ఈ. మాధవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు ఇరువైపులా సమానంగా చేపట్టాలి

తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షులు జక్కుల రామారావు



బోనకల్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి): ముష్టికుంట్ల, గార్లపాడు రహదారి విస్తరణ పనులను రహదారికి ఇరువైపులా సమానంగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కుల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ముష్టికుంట్ల, గార్లపాడు గ్రామాల మధ్య జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులను కలిసి, పనుల వల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వినతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జక్కుల రామారావు మాట్లాడుతూ... రోడ్డు విస్తరణ పేరుతో ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇరువైపులా సమాన కొలతలతో పనులు చేపట్టాలని అధికారులను కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర పరిశీలన జరిపి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, సిపిఐ మండల నాయకులు ఆకిన పవన్, సిపిఎం నాయకులు షేక్ నజీర్, డిహెచ్పిఎస్ నాయకులు కాకాటి కరుణాకర్, రైతులు షేక్ ఫయాజ్, రజబ్ అలీ, గాయాస్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల బడ్డీలు బలవంతంగా తొలిగింపు. మండిపడుతున్న బాధితులు.



నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రజా జ్యోతి: మండల కేంద్రంలో జీవనం కోసం రహదారి వెంట ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల దుకాణాలను అధికారులు బలవంతంగా తొలిగించారు. మండల కేంద్రంలో ఎస్సీ, బీసీ కాలనీలో జీవనం కోసం బడ్డీలు (దుకాణాలు) లను సోమవారం తొలిగించారు. ఏళ్ల తరబడి చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ పట్ల అధికార యంత్రాంగం బలవంతంగా దుకాణాలను జెసీబీ ద్వారా తొలిగించి తమ పొట్టలను కొడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి వెంట తాము ఏర్పాటు చేసుకున్న దుకాణాల వలన ఎవరికి నష్టం లేదన్నారు. అధికారులు అత్యుత్సాహం తో పోలీసుల పహరా నడుమ తమ జీవన భృతిని చిదిమేశారని వాపోయారు. ఈ విషయం పై నేల కొండపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి సంతోష్ ను వివరణ కోరగా...బాధితులకు నోటీసులు జారీ చేశామని.... వారు స్పందించకపోవటంతో తొలిగించాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

నూతన తాసిల్దారుగా పరసా రవి బాధ్యతలు స్వీకరణ



సత్తుపల్లి నవంబర్02(ప్రజా జ్యోతి) సత్తుపల్లి నూతన తాసిల్దారుగా పరసా రవి బాధ్యతలు సోమవారం స్వీకరించినారు. గతంలో తల్లాడ, ప్రస్తుతం ముదిగొండ తాసిల్దార్ గా పనిచేసి, సత్తుపల్లి బదిలీపై వచ్చినారు. సత్తుపల్లి లో పనిచేసిన సత్యనారాయణ బదిలీపై ఏన్కూరు వెళ్ళినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ, మండల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కనిపిస్తానని, నా వంతు కృషిగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలియజేశారు.

రాష్ట్రస్థాయి హై జంప్ పోటీలకు మైనారిటీ విద్యార్థి ఎంపిక



సత్తుపల్లి నవంబర్02(ప్రజా జ్యోతి) ఇటీవల కల్లూరు లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్,హై జంప్ లో పట్టణంలోని మైనారిటీ పాఠశాల కు చెందిన కే.రాఘవేంద్ర అండర్14 లో రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక అయ్యారు. ఈ విధంగా ఎంపిక కావటం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ శేషగిరి, పి.ఈ.టి మహర్షి ఎంపిక అయిన విద్యార్థిని అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పట్టుదలతో ప్రతి పని సాధించాలని తెలియజేశారు.

భయం వీడి ఆత్మవిశ్వాసంతో మాట్లాడాలి.

ఆంగ్లం మాట్లాడడం రోజువారీ దినచర్య కావాలి.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈశ్వర మాదారం జెడ్పీహెచ్ఎస్‌లో ప్రత్యేక మోటివేషనల్ సెషన్



పాలేరు ఆర్.సీ నవంబర్ 02 ప్రజా జ్యోతి విద్యార్థులు భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో ఆంగ్లాన్ని మాట్లాడాలని ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ రుద్ర అన్నారు. సోమవారం ఈశ్వర మాదారం గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ కమ్యూనికేషన్‌పై ప్రత్యేక మోటివేషనల్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. ఇంగ్లీష్‌పై ఉన్న భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో మాట్లాడాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీష్‌లో మంచి మార్కులు సాధిస్తున్నప్పటికీ, మాట్లాడే సమయంలో సంకోచం, భయం ఉండటం సహజమని రుద్ర వివరించారు. అయితే ప్రతిరోజూ కొద్దిసేపు ఇంగ్లీష్ మాట్లాడే అలవాటు చేసుకుంటే క్రమంగా భయం తొలగిపోయి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. రోజూ వారి దినచర్యలు ఎలాగో ఆంగ్లం మాట్లాడడం అలాగే అలవాటు చేసుకోవాలి అన్నారు. పళ్లు తోముకోవడం మనకు ఒక అలవాటుగా మారినట్లే, ప్రతిరోజూ కనీసం 15 నిమిషాలు ఇంగ్లీష్ మాట్లాడటం కూడా ఒక అలవాటుగా మార్చుకోవాలి. ఒకరోజు, రెండు రోజులు కాదు ప్రతిరోజూ నిరంతరం సాధన చేస్తే ఇంగ్లీష్ మాట్లాడటం కూడా మన రోజువారీ జీవితంలో సహజమైన భాగంగా మారుతుంది అని రుద్ర విద్యార్థులకు సూచించారు.పాఠ్యపుస్తకాల్లోని ఇంగ్లీష్‌తో పాటు రోజువారీ జీవితంలో ఉపయోగించే సులభమైన పదాలు, వాక్యాలను మాట్లాడటంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఇంట్లో, పాఠశాలలో, స్నేహితులతో రోజుకు కనీసం 15 నిమిషాలు ఇంగ్లీష్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వివిధ సులభమైన ఇంగ్లీష్ వాక్యాలు, రోజువారీ సంభాషణలను ప్రాక్టీస్ చేయించారు. తప్పులు చేయడం నేర్చుకునే ప్రక్రియలో భాగమేనని, తప్పులకు భయపడకుండా నిరంతరం ప్రయత్నించాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా రుద్ర విద్యార్థులతో కలిసి ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడేలా ఒక చిన్న ప్రతిజ్ఞ చేయించారు. "ఇక నుంచి ప్రతిరోజూ కనీసం 15 నిమిషాలు ఇంగ్లీష్ మాట్లాడేందుకు ప్రయత్నిస్తాను. తప్పులు వచ్చినా భయపడకుండా మాట్లాడుతాను. ప్రతిరోజూ సాధన చేస్తూ నా ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటాను" అని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పలు ప్రశ్నలు అడిగి సెషన్‌ను ఆసక్తిగా కొనసాగించారు. రోజువారీ సాధనతో ఇంగ్లీష్ మాట్లాడటంలో మంచి మార్పు తీసుకురావచ్చనే నమ్మకాన్ని విద్యార్థుల్లో కల్పించారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఇంగ్లీష్ మాట్లాడాలనే ఆసక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఉపయోగకరంగా నిలిచింది. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్-3 ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మోటివేషన్, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రీజినల్ ప్రెసిడెంట్ మహమ్మద్ నవాబ్ పాషా, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాము గూడ, నేషనల్ సెక్రటరీ మారోజు రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు ఆర్ వెంకటరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు నరసమ్మ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఇంగ్లీష్‌పై అవగాహన కల్పిస్తూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చిన రుద్రను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉచిత ఓటరు నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలి

పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ,

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు పిలుపు





బోనకల్, నవంబర్ 2(ప్రజా జ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఓటరు నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ కోరారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని ప్రతిబింబించేందుకు ఓటరు నమోదే తొలి అడుగు అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఓటరు నమోదు కేంద్రం ద్వారా అర్హులైన పట్టభద్రులు నమోదు ప్రక్రియకు అవసరమైన సహాయ సహకారాలు పొందవచ్చని తెలిపారు. పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఓటు హక్కును సకాలంలో నమోదు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

సమిష్టి కృషితో ప్రజలకు మంచి సేవలను అందిద్దాం... తాసిల్దార్ పరసా రవి



సత్తుపల్లి నవంబర్02(ప్రజా జ్యోతి) సత్తుపల్లి తాసిల్దార్ నూతన బాధ్యతలు స్వీకరించిన పరసా రవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది , ఆయనకు స్వాగతం పలికి ఆహ్వానించారు. సిబ్బందితో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, పథకాలను సమిష్టి కృషితో అందరికీ అందించాలని అన్నారు.ప్రతి సమస్యను పూర్తి చేసి,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరినారు. ఈ విధంగా బాధ్యతలు తీసుకోవడం వలన, పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

కొండాయిగూడెం, కొమ్మినేపల్లి, మత్స్య శాఖ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన

గిరిజన బిడ్డ. భూక్య. నాగేంద్రబాబు,



కామేపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 2 కామేపల్లి మండలం లోని కొండాయిగూడెం, కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ నందు మత్స్యశాఖ ప్రెసిడెంట్గా భూక్య నాగేంద్రబాబు ని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా బండి నాగేశ్వరరావు. సెక్రటరీగా ఐతనబోయిన ఇటల్ రావు. మరియు సభ్యులుగా చల్ల. మల్లయ్య. భేతి వెంకటేశ్వర్లు. ధారావత్ రవి. బానోత్ గోపి. మొగిలి శ్రీను. మేకల కృష్ణ ను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దునియా కుల .హనుమంతరావు. ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున రావు. కొమ్మినేని శ్రీను. మత్స్యశాఖ ఎలక్షన్ ఆఫీసర్ కిషోర్. మరియు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ సభ్యులు ధరావత్ ఉపేందర్. బానోత్ రవి. గుగులోత్ కిషన్. బాదావత్ నాగరాజు. భానుతొ వీరు నాగులు. పాటిబండ్ల ప్రసాద్. ధరావత్ హుస్సేన్. భానోత్ వెంకన్న. బాబు సింగ్. నరేష్. రఘు. బండి ఉపేందర్. వీరభద్రం. బుజ్జులు. భూక్య రవి. ధారావత్ రాములు. ధరావతులాలు. కొండాయిగూడెం కొమ్మినేపల్లి మత్స్యశాఖ ప్రెసిడెంట్గా గిరిజన బిడ్డ భూక్య నాగేంద్రబాబుని ఎన్నుకోవడం జరిగింది. మత్స్యశాఖ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం వల్ల గిరిజనులు ఆనంద వ్యక్తం చేశారు.

యువతను పొగాకు, మత్తు పదార్థాల

వ్యసనాలకు దూరంగా ఉంచాలి





జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 60 రోజుల పాటు పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమం

పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు

పొగాకు, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసిన జిల్లా కలెక్టర్,అధికారులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి యువతను పొగాకు, మాదక ద్రవ్యాలు, తదితర వ్యసనాలకు దూరంగా ఉంచి, ఆరోగ్యకరమైన వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి 60 రోజుల పాటు పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో భాగంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు,ఇతర విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో పొగాకు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.విద్యార్థులు,యువత వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా వారికి అవగాహన కల్పించాలని, పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వివరించాలని అన్నారు.సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం – 2003) నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు.నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం ఎన్ టి సి పి , సి ఓ టి పి ఏ -2003, పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమం (టిఫక్ 4.0) ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని తెలిపారు.మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక,మానసిక,సామాజిక సమస్యలపై విద్యార్థులకు వివరించాలని,వ్యసనాలకు గురైతే సరైన కౌన్సెలింగ్, వైద్య చికిత్స అందించాలని అన్నారు.అవసరమైన వ్యసన విముక్తి కేంద్రాల ద్వారా పునరావాస సేవలు కల్పించాలని సూచించారు.వ్యసనాల నిర్మూలనలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులువిద్యా సంస్థల యాజమాన్యాలు,ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. యువత దేశ భవిష్యత్తు అని, వ్యసనాల నుంచి కాపాడుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపండి,వ్యసనాలకు బానిసలు కావద్దుజీవితాన్ని ఆనందంగా గడపండి అనే నినాదాలతో యువతలో చైతన్యం తీసుకురావాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో అధికారులు,సిబ్బంది పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా పొగాకు, మత్తు పదార్థాల వినియోగం నుంచి దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా అధికారులు,తదితరులు,పాల్గొన్నారు.

పంట కాల్వ లోకి దూసుకెళ్లిన వాహనం



నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రజా జ్యోతి: ప్రమాదవశాత్తు ఓ వాహనం పంట కాల్వలోకి దూసుకెళ్లింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కూసుమంచి మండల కేంద్రం కు చెందిన ఐస్ క్రీమ్ వాహనం నేలకొండపల్లి కి వస్తుండగా....మండలం లోని కోనాయిగూడెం వద్ద కు రాగానే మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు పంట కాల్వలోకి దూసుకెళ్లింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలైయ్యాయి. వాహనం ను స్థానికులు తాళ్లతో బయటకు లాగారు.

సన్నబియ్యం పథకంలో

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం..

వెంకటగిరిలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేత..



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పథకంలో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరిలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా 9వ వార్డు కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ వెంకటనారాయణ, 12వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల తిరుపతిరావు, 9వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు బైరు ఉపేందర్, లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చప్పిడి గోవిందరావు, పెద్ద గొల్ల చిన్నబోయిన లక్ష్మీనారాయణ, 12వ వార్డు కాంగ్రెస్ కార్యదర్శులు మొర్రిమేకల జగన్, వీరబాబు, కనపర్తి శ్రీను, గొడ్డు గొర్ల వెంకట రవి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత

-మొదటిపేజీ తరువాయి

వినియోగించడం ఎంతో అవసరమని తెలిపారు. ఇళ్లలో, కార్యాలయాల్లో అవసరం లేనప్పుడు ఫ్యాన్లు,లైట్లు ఆఫ్ చేయాలని, టీవీలను వినియోగించని సమయంలో పూర్తిగా స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు. పొదుపు చేసిన విద్యుత్తు ఉత్పత్తి చేసిన విద్యుత్తుతో సమానమని,విద్యుత్ ఆదా చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడిన వారమవుతామని తెలిపారు.లైఫ్ మిషన్‌లో భాగంగా పర్యావరణహిత జీవనశైలిని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. చిన్న చిన్న మార్పులు, అలవాట్ల ద్వారా పెద్ద మొత్తంలో విద్యుత్‌ను ఆదా చేయవచ్చని పేర్కొన్నారు.విద్యుత్ వినియోగాన్నితగ్గించేందుకు బీఈఈ స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ ఉపకరణాలు, ఇంధన సామర్థ్యం కలిగిన పరికరాలను వినియోగించాలని సూచించారు.వీటి ద్వారా విద్యుత్ వినియోగం తగ్గడంతో పాటు విద్యుత్ బిల్లులు కూడా తగ్గుతాయని తెలిపారు.సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలని, ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించడం ద్వారా వాహనాల నుంచి వెలువడే కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని



తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వల్ల ఇంధన ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.వేసవిలో ఏసీలను 25 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉంచడం ద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గించవచ్చని, మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల్లో ఎనర్జీ సేవింగ్ మోడ్‌ను వినియోగించాలని సూచించారు. దీనివల్ల విద్యుత్ ఆదా కావడంతో పాటు పరికరాల బ్యాటరీ సామర్థ్యం, జీవితకాలం పెరుగుతాయని తెలిపారు.విద్యుత్ పొదుపు వల్ల విద్యుత్ బిల్లుల తగ్గింపు, ఇంధన భద్రత,మెరుగైన ఆరోగ్యం,స్వచ్ఛమైన పర్యావరణం, సహజ వనరుల పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్థిరమైన పర్యావరణాన్ని అందించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపులో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్‌తో పాటు అధికారులు, సిబ్బంది విద్యుత్ పొదుపుపై ప్రతిజ్ఞ చేశారు.విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగిస్తామని,అనవసర విద్యుత్ వినియోగాన్ని నివారిస్తామని, విద్యుత్ ఆదా చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపును తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకొని, విద్యుత్ ఆదా చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం విద్యుత్ ఆదాకు సంబంధించిన గోడ ప్రతిని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక కార్యచరణ

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి వేసవి కాలం, ఎల్నినో ప్రభావాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్,డబ్ల్యూఎస్ఎమ్ ఛైర్మన్ దివాకర టి ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తాగునీటి సరఫరా మౌళిక సదుపాయాలపై, అడిగిన వారికి పని కల్పన పై కలెక్టర్, జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 21 మండలాల్లో నవంబర్ 09 నుండి నవంబర్ 14 వరకు మండల స్థాయి సమావేశాలను నిర్వహించాలన్నారు. ఇట్టి సమావేశాలలో సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు,ఎంపీడీఓలు, ఎంపీఓలు మరియు సాంకేతిక సిబ్బంది వంద శాతం భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ (ఇంట్రా డ గ్రిడ్) ఎఈఈ,ఎఈ, ఎంపీఓ, సర్పంచ్‌లు, కార్యదర్శులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రతి వీధిలో 24-పాయింట్ల చెక్‌లిస్ట్ ఆధారంగా క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనకు ముందే హ్యాండ్ పంపులు, సింగిల్/త్రీ-ఫేజ్ మోటార్ల మరమ్మతులు,పైప్‌లైన్ లీకేజీల నివారణ,ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల శుభ్రత, క్రిమిసంహారక చర్యలు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 3 నెలలకు సరిపడా బ్లీచింగ్ పౌడర్ బఫర్ స్టాక్ నిల్వ ఉంచాలని తెలిపారు.తక్కువ వర్షపాతం,నీటిమట్టం పడిపోవడం లేదా స్థానిక బోరుబావులు ఎండిపోయిన ప్రాంతాలను గుర్తించి, నీటి ఎద్దడి రాకుండా గ్రామ పంచాయతీ నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలన్నారు.అవసరమైన చోట నిబంధనల ప్రకారం ప్రైవేట్ వ్యవసాయ బావులను అద్దెకు తీసుకోవడానికి ముందస్తు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నీటి శుద్ధి కేంద్రాలు, ఇంటేక్ బావులు,పంపింగ్ స్టేషన్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, కనీస నీటి మట్టాలను నిర్వహించాలని తెలిపారు. అలాగే అన్ని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో 3 నెలలకు సరిపడా ఆలమ్,పిఏసి, క్లోరిన్ నిల్వలు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.తాగునీటి సమస్యల పరిష్కారానికి టోల్-ఫ్రీ నంబర్ 1916 పై ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో నోటీసు బోర్డులు,డప్పు చాటింపులు, స్థానిక వార్డు గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. రోజువారీ నివేదికలను సేకరిస్తూ,వారపు నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి తాగునీటి ఎద్దడి కలగకుండా చూడాలని కలెక్టర్ హెచ్చరించారు.ఎల్నినో దృష్ట్యా అడిగిన వారికి పనిదినాలు కల్పించాలని కలెక్టర్ అన్నారు. అన్ని గ్రామపంచాయతీల్లో పనులు గుర్తించి, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ రెండో విడత ఇండ్ల మంజూరు ప్రక్రియను పూర్తి చేసి,నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్, ఎంపీడీవో లు,ఎంపీవోలు, మిషన్ భగీరథ ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణలో మైలురాయి

ఘనంగా 'జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్' ఉచిత వైద్య శిబిరం





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి సమాజ శ్రేయస్సే ధ్యేయంగా,నిరుపేదలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ నిరంతరం ప్రశంసలు అందుకుంటున్న 'జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించిన ఉచిత ఎముకల వైద్య శిబిరం అత్యంత వైభవంగా,జయప్రదంగా ముగిసింది.ఉదయం 9:00 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరం సాయంత్రం 4:00 గంటల వరకు నిరంతరాయంగా సాగింది. ఉచితంగా క్వాలిటీ వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందించిన ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

శిబిర విశేషాలు, పరీక్షల వివరాలు:

ఉచిత వైద్య శిబిరంలో సుమారు 35 మంది ఎముకల సంబంధిత రోగులకు నిపుణులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన సలహాలు,సూచనలు అందించారు.?బాధితులకు ఆర్థిక భారం తగ్గించేలా వేలాది రూపాయల విలువైన అధునాతన పరీక్షలను ఫౌండేషన్ ఉచితంగా అందించింది.

ఉచిత ఎక్స్-రే పరీక్షలు: 44

బోన్ మినిరల్ డెన్సిటీ స్కాన్లు,

ఎముకల సాంద్రత పరీక్షలు 29, యూరిక్ యాసిడ్ పరీక్షలు20

ఈఎస్ఆర్ పరీక్షలు 21,

కాలేయ పరిరక్షణే ధ్యేయం డాక్టర్ సునీల్ కుమార్ జంగాల

?ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ జంగాల మాట్లాడుతూ..

?"2017 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పర్వదినాన ప్రారంభమైన మా 'జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్' గత కొన్నేళ్లుగా సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని నింపుతోంది.కాలేయ పరిరక్షణపై నిరంతరం పోరాటం చేస్తూ,నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడంలో ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది.హెపటైటిస్-బి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండడం ద్వారా కాలేయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పు నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు. అని పిలుపునిచ్చారు.





సేవా తత్పతకు నిదర్శనం:

ఏళ్ల తరబడి వేలాది మందికి అండగా నిలుస్తూ, పేద ప్రజల పాలిట సంజీవనిలా మారిన 'జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్' చేస్తున్న సామాజిక వైద్య సేవలను స్థానిక ప్రజలు, రోగులు ముక్తకంఠంతో కొనియాడారు.?ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు,క్లినిక్ వైద్య సిబ్బంది,సభ్యులు విశేషంగా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

పిఆర్సి పై కాలయాపన తగదు

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు





నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రజా జ్యోతి: ప్రభుత్వం తెలంగాణ రెండవ పిఆర్సి అమలుపై విపరీతమైన కాలయాపన చేస్తుందని వెంటనే పిఆర్సి అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక నేలకొండపల్లి లో జరిగిన మండల మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి ఇవ్వకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉన్నారని అసంతృప్తి తొలగాలంటే పి ఆర్ సి నీ ప్రకటించడం తప్ప ప్రభుత్వానికి దగ్గర వేరే దారి లేదని తెలియజేశారు. 40 నెలలుగా ఆలస్యమైన పిఆర్సి గతంలో ఎన్నడూ లేదని విమర్శించారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో మేనేమేశాలు లెక్కిస్తుందని ఉద్యోగులు సమాజంలో భాగం అని గ్రహించాలని ఎతువు పలికారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో ఇదే విధమైన కాలయాపన చేస్తే వచ్చే ఎన్నికల్లో ఇబ్బంది ఎదుర్కొంటుందని తెలియజేశారు ప్రభుత్వం తక్షణమే పిఆర్సి ని ప్రకటించడంతోపాటు సిపిఎస్ రద్దు చేయడం పెండింగ్లో ఉన్న ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిర్ణీత కాల పట్టిక రూపొందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు పేరుతో ఉన్న ప్రభుత్వ పాఠశాల మూసి వేయడం సరికాదని హితోపలికారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరారు యాప్ భారంలను తగ్గించి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని కోరారు. మహాసభ కింది తీర్మానాలను ఆమోదించడం జరిగింది. జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు వెంటనే పిఆర్సి నివేదిక తెప్పించాలని, సిపిఎస్ విధానాలు రద్దు చేయాలని 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వెంటనే అమలు చేయాలని, అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని ,సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి డైట్ లెక్చరర్లు ఎంఈఓ డిప్యూటీ ఈవో పదోన్నతులు ఇవ్వాలని, నెలకు 2000 కోట్ల చొప్పున పెండింగ్ బిల్లులు ఇవ్వాలని పాఠశాలలకు కంప్యూటర్లను నియమించాలని విద్యార్థులకు సరిపడా నోటి పుస్తకాలు వర్క్ బుక్స్ టెక్స్ట్ పుస్తకాన్ని అందించాలని తీర్మానించారు. ఈ మహాసభ అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులు-జ్యోతి ప్రధాన కార్యదర్శి టి. గురువయ్య ఉపాధ్యక్షులుగా: ఏ విజయ్ కుమార్, కే వెంకటరమణ, కోశాధికారిగా టి. కోటేశ్వరరావు ఎఫ్ డబ్ల్యూ ఎస్ కన్వీనర్ గా ఎస్కే నవాబ్ సాహెబ్ కార్యదర్శులుగా ఙ మురళి, వీ.ఉపేందర్ అరుణ, ప్రతిమ, ముని శ్రీ ఆడిటర్ గా ఎస్.కె మౌలాలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

మానవత్వం చాటుకున్న వేంసూర్ గ్రామ సర్పంచ్ ఫకృద్దీన్

రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా పశువుల దాహం తీర్చేందుకు ప్రత్యేక చొరవ

గూడూరు లిఫ్ట్ ద్వారా చెరువులకు నీటి మళ్లింపు

వేంసూర్ నవంబర్ 2 ప్రజాజ్యోతి గ్రామ ప్రజల అవసరాలు, రైతుల సంక్షేమం, పశువుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా వేంసూర్ గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫకృద్దీన్ అలీ అహ్మద్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా గూడూరు లిఫ్ట్ ద్వారా నీటిని మళ్లించి గ్రామంలోని పచ్చ గన్నేరుకుంట, పసుమర్తి కుంట, బర్లమడుగు చెరువులను నీటితో నింపించే చర్యలు చేపట్టారు. చెరువుల్లో నీరు సమృద్ధిగా చేరడం వల్ల చుట్టుపక్కల వ్యవసాయ భూములకు నీటి ఎద్దడి తగ్గడంతో పాటు భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా పశువులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువులకు నీటి మళ్లింపు పనులు పూర్తయిన అనంతరం సర్పంచ్ మహమ్మద్ ఫకృద్దీన్ అలీ అహ్మద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెల్లి నరసింహస్వామి, ఉప సర్పంచ్ ఈడ ఏడుకొండలు, ఎస్సీ అధ్యక్షుడు శ్యామ్, సేవాదళ్ అధ్యక్షుడు అశోక్, కాంగ్రెస్ నాయకులు కిన్నెర లాజర్, బిట్రా మధు,నాగుల, రహీం , పుల్లారావు,ఈసుబ్ పాషా తదితరులు చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజల అవసరాల కోసం సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. తన



ప్రత్యేక చొరవతో ముందుకు వచ్చి గ్రామ ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటకుండా, రైతులకు మరియు పశువులకు నీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం పట్ల గ్రామ ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం సర్పంచ్ చూపుతున్న ప్రత్యేక చొరవ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ నాయకులు, ప్రజలు అభిప్రాయపడ్డారు.

పట్టపగలు ఇంట్లో చోరబడి.... బీరువాలు పగలగొట్టి...

వస్తువులు చిందరవందర చేసి.... రూ. 10 వేల నగదు...వెండి గిన్నె చోరీ.



నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రజా జ్యోతి: రెక్కీ నిర్వహించి....పట్ట పగలు ఇంట్లో చోరబడి చోరీ చేశారు. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన శ్రీనివాసరావు ఇంట్లో సోమవారం గుర్తు తెలియని దుండగలు ఇంట్లో చోరికి పాల్పడ్డారు. శ్రీనివాసరావు భార్య, కోడలు కోదాడ హస్పిటల్ కు వెళ్లారు. కుమారుడు సెల్ పాయింట్ లో పని చేసేందుకు వెళ్లారు. ఇంటి యాజమాని శ్రీనివాసరావు గ్రామంలో ధాన్యం కాంటాకు వెళ్లాడు. వీరందరూ ఇంటి నుంచి బయటకు వెళ్లిన విషయం ను గుర్తించి...రెక్కీ నిర్వహించి చోరికి స్కెచ్ వేశారు. రెండు తాళాలు పగలగొట్టి ఇంట్లో చోరబడ్డారు. ఇంట్లో ఉన్న రెండు బీరువాలు పగలగొట్టారు. అందులో ఉన్న రూ.10 వేల నగదు తో పాటు వెండి గిన్నె ను చోరీ చేశారు. కాగా ఇంట్లో బంగారం, నగదు కోసం బాగా గాలించారు. ఇంట్లో సామాన్లు అన్ని చిందరవందరగా పడేశారు. సాయంత్రం ఇంటికి వచ్చిన శ్రీనివాసరావు తాళాలు పగలగొట్టిన విషయం చూసి చోరీ జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని చోరీ గురించి వివరాలు సేకరించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో ఐదు .సంవత్సరాలు జైలు శిక్ష

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన మధిర పోలీస్ స్టేషన్ పరిధి కేసులో గడ్డల అరవింద్ అలియాస్ చిన్ని పై నేరం రుజువు కావడంతో నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 10 వేల జరిమానా విధిస్తూ ఖమ్మం రెండో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు (పోక్సో) న్యాయమూర్తి డాక్టర్ పుల్లభట్ల పొగడ కృష్ణ అర్జున్ సోమవారం తీర్పుచెప్పారుకేసు వివరాలు.మధిర పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 87/2025 కేసులో నిందితుడు గడ్డల అరవింద్ చిన్ని మధిర పట్టణం వాసి.ఇతనిపై బీఎన్ఎస్ సెక్షన్ 65(2), పోక్సో చట్టం 2012 లోని సెక్షన్ 5 తీ/ఇ 6 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కేసును విచారించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా కేసును విచారించిన న్యాయమూర్తి నెరం రుజువు కావడంతో పై విదంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

ఎల్ నినో కరువు నుండి పేదలను కాపాడాలి.

వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు.



కారేపల్లి, నవంబర్ 2,ప్రజా జ్యోతి : ఎల్‌నినో కరువు ప్రభావం, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పేదలు జీవితాలు ఇబ్బందులలో పడ్డాయని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి మండల కేంద్ర కారేపల్లి లో మాట్లాడుతూ కరువు ప్రభావాన్ని ఆసరా చేసుకుని కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బియ్యం, నిత్యావసర సరుకుల ధరలను పెంచేస్తున్నారన్నారు. ధరల పెరుగుదలను నియంత్రించాల్సిన ప్రభుత్వానికి సంబంధం లేనట్టుగా చూస్తుందని విమర్శించారు. బ్లాక్ మార్కెట్ దారులపై ప్రభుత్వంనియంత్రణ కొల్పోయినట్లుగా ఉందన్నారు. ప్రతి దుకాణాల్లో సరుకుల ధరల పట్టిక ఏర్పాటు చేసేలా చూడాలని, ధరల నియంత్రణకు ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా ప్రతి మనిషికి నెలకు 12 కిలోల బియ్యం తో పాటు మంచి నూనె, కందిపప్పు, గోధుమలు. జొన్నలు. పంచదార. టీపొడి, ఉప్పు, కారం, పసుపు, చింతపండు లాంటి 14 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. కరువు ప్రభావంతో కూలీలకు పనులు లేవని, ఈ సమయంలో ఉపాధీ హామీ పనిని ప్రతి కుటుంబానికి 200 రోజులు కల్పించి, కొలతలతో సంబంధం లేకుండా రోజువారీ కూలీని రూ.800 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటల వేయక, వేసిన పంటల పండక రైతులు మనోధైర్యం కోల్పోతున్నారని వారిని ఆదుకోవటానికి పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు. కరువు నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడంతో పాటు తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని కొండబోయిన నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు .

అమరవీరుల ఆశయ సాధనల కోసం ఉద్యమించాలి,

హరిచంద్రపురం లో సిపిఐ,,(ఎం ఎల్) మాస్ లైన్ సంస్మరణ సభ,

-రెండు మండలాల సంయుక్త కార్యదర్శి ఎన్.వి రాకేష్,



కామేపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 2 ప్రజల విముక్తి సామాజిక అసమానతల నిర్మూలన కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ అమరవీరుల ఆశయ సాధనకు ప్రజా పోరాటాలను కొని సాగించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామేపల్లి కారేపల్లి సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్వి రాకేష్ పిలుపునిచ్చారు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామేపల్లి మండలం హరిచంద్రపురం లో సోమవారం అమరవీరుల సస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం అమరులు చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు సమాజంలో అన్యాయాలు దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు మంగీలాల్ కిషన్ సౌమ్య తస్మా రాములు వాక్య నరేష్ తదితరులు పాల్గొన్నారు

దూడల ఆరోగ్యం పై పశుసంవర్ధక శాఖ ప్రత్యేక దృష్టి,

,, కామేపల్లి మండలంలో సామూహిక నట్టల నివారణ కార్యక్రమం ప్రారంభం,,

,, పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ జి నాగులు,,



కామేపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 2 కామేపల్లి మండల పరిధిలోని గోపాలపురం రామకృష్ణాపురం గ్రామపంచాయతీలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దూడల నట్టల నివారణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది ఆయా గ్రామాల సర్పంచులు ముఖ్య అతిథులుగా హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ నాగులు మాట్లాడుతూ దూడలకు సకాలంలో నట్టాల నివారణ మందులు తాగించడం వల్ల వాటిలో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదగడానికి భవిష్యత్తులో అధిక పాల దిగుబడి కి దోహదపడుతుందని వివరించారు కావున మండల పరిధిలోని పాడి పశువుల రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ ప్రత్యేక శిబిరంలో మొత్తం 270 దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు తాగించారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది శిరీష. వంశీ .శరత్ .ధర్మ .లక్ష్మీలతో పాటు పెద్ద సంఖ్యలో పాడి పశువుల రైతులు పాల్గొన్నారు.

త్వరలో పి.ఆర్.సి.ని సాధిస్తాం.

కట్టా శేఖర్ రావు.



కారేపల్లి, నవంబర్ 2, ప్రజా జ్యోతి: పి.ఆర్.టి.యు. సింగరేణి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారేపల్లి లో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు హాజరైనారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతీ ఒక్క ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు ఎం.ఎల్.సి. ఓటు ను నమోదు చేసుకోవాలని కోరారు. పి.ఆర్.టి.యు. తరపున పి.ఆర్.టి.యు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు సుంకరి భిక్షం గౌడ్ ఎం.ఎల్.సి. అభ్యర్థి గా నిలబడుతున్నారని అందుకు అందరూ మద్దతు తెలపాలని కోరారు.ఎం.ఎల్.సి. ఓటు నమోదు అవగాహన కార్యక్రమం చేపట్టిన మండల శాఖకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.కారేపల్లి మండల అధ్యక్షులు బాణోత్ నరసింహ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం.వేణుమాధవ రావు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి.విజయ అమృత్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా సోమ్లా ,జిల్లా కార్యదర్శి వి. విజయ లక్ష్మి,కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాల్మన్ రాజ్, మండల మాజీ అధ్యక్షులు వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండితాపురంలో బాధిత కుటుంబాలకు పరామర్శ

కాంగ్రెస్ నేతల ఆర్థిక సాయం

కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు.



కామేపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 2 పండితాపురం గ్రామంలోని బాధ్యత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు అనారోగ్యంతో బాధపడుతున్న కొమ్మ గాని సైదులు ను పరమాసించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల మరణించిన శ్రీమతి తమ్మిశెట్టి ఉపేంద్రమ్మ మరియు దిండు నారమ్మ నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ హనుమంతరావు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, ఉప్పు గండ్లవీరభద్రం, అయితే నా బోయిన ఈటల రావు, నాగేశ్వరరావు. దుద్దుకూరి నవీన్. దూగుండ్ల వీరన్న. ధారావతు ఉపేందర్. బానోత్ శంకర్. వీనీ బాబు. కానుగుల వెంకన్న. కృష్ణ. కొరివిలి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి కి కేంద్ర బొగ్గు గనుల శాఖ 5 స్టార్ గుర్తింపు

సత్తుపల్లి నవంబర్02(ప్రజా జ్యోతి) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరంలో ఐదు బొగ్గు గనులకు జాతీయ స్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించి తన సత్తాను చాటుకుంది.సోమవారం ఛత్తీస్ ఘడ్ , రాయపూర్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో సింగరేణి సంస్థ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన గనుల అవార్డులను భారత ప్రభుత్వ బొగ్గు, గనుల శాఖ కేంద్ర సహాయ మంత్రివర్యులు సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి , ఈ ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. సింగరేణి సంస్థ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు , సత్తుపల్లి అధికారులు బెజ్జంకి రాజేశ్వరరావు లు పాల్గొన్నారు. ఈ విజయం పట్ల డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, గనుల యాజమాన్య బృందాలకు మరియు కార్మికులకు అభినందనలు తెలిపారు. సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి ఆదేశాల మేరకు మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు జే.వి.ఆర్ ఓసి ఫైవ్ స్టార్ రేటింగ్ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు.కేంద్ర బొగ్గు గనుల శాఖ నిర్వహించే అత్యుత్తమ గనుల ఎంపికలో సింగరేణి సంస్థ నుండి సత్తుపల్లి ఏరియా జే.వి.ఆర్ ఓసి,శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే న్యూటెక్ , ఆర్కే 6బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఓసి , రామగుండం ఏరియా ఓసి 1 జాతీయ ఉత్తమ అవార్డులకు ఎంపిక అవడం జరిగింది. ఈ సంవత్సరం



సింగరేణి ఐదు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం ప్రశంసనీయం.బొగ్గు మంత్రిత్వ శాఖ దేశంలోని అత్యుత్తమ పనితీరు కనబరిచే గనులకు స్టార్ రేటింగ్ లను ప్రధానం చేస్తుంది. బొగ్గు మంత్రిత్వ శాఖ గని పనితీరు , భద్రతా చర్యలు , నిర్వహణ పద్ధతులు , అందుబాటులో ఉన్న సౌకర్యాలు , పర్యావరణ అనుకూల చర్యలు మరియు కార్మికుల సంక్షేమం వివిధ రకాల పనితీరుపై గుర్తించి జాతీయస్థాయిలో అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పిన గనులను ఎంపిక చేసి స్టార్ రేటింగ్స్ నిర్ణయిస్తుంది.ఉత్పత్తి సాంకేతికతలలో కంపెనీ ఉన్నత పాటించడం వల్ల ఈ అవార్డులు లభించాయి. సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి జే.వి.ఆర్ ఓసి మైన్ కు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించుటకు కృషిచేసిన అధికారులకు , ఉద్యోగులకు , కాంట్రాక్ట్ కార్మికులకు అభినందనలు తెలిపారు.

గ్రామ గ్రామాన ఎమ్మెస్ ఎఫ్ కమిటీలు ఏర్పాటు



వేంసూరు నవంబర్ 2 ప్రజాజ్యోతి మండలంలోని ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షులు కోట వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో కూడా ఎంఎస్ఎఫ్ కమిటీలు వేయటం ప్రారంభించారు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఈ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు అందులో భాగంగా కల్లూరు గూడెం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎఫ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది దీనికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కూడా సహకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఖమ్మం పాటి వేణు మరియు ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు బొల్లి పోగు రాంబాబు జిల్లా నాయకులు సుదిమల్ల ప్రసాద్ మహేష్ గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతిరావు మొదలైన వారు పాల్గొన్నారు

కామేపల్లి మండలంలో ఘనంగా సమాధుల ఆశీర్వాద పండుగ

కామేపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 2 కామేపల్లి లో సమాధుల ఆశీర్వాద పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లి ఆర్సీఎం చర్చి విచారణ గురువులు ఫాదర్ జి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఉపదేశకులు శీలపాక వీరభద్రం సారధ్యంలో క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్దంగా సామానుల ఆశీర్వాద పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు చిలుముల బిక్షం మరియు మంగమ్మ సమాధి వద్ద వారి కుమారులు సినిమాల శ్రీనివాస్ సర్వయ్య రమేష్ వారి కుటుంబ సభ్యులు మరియు ఫాదర్ ప్రవీణ్ కుమార్ తో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఫాదర్ సమాధిని ఆశీర్వదించి వారి ఆత్మల రక్షణకై



ప్రార్థనలు నిర్వహి. ఈ సందర్భంగా ఫాదర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను గౌరవించాలని కోరారు. సత్ప్రవర్తన కలిగి వారి పట్ల మర్యాదగా నడుచుకోవాలని కోరారు సమాధుల ఆశీర్వాద పండుగ విశిష్టతను వివరించి క్రీస్తు సందేశాన్ని ఇచ్చారు అనంతరం చినుముల శ్రీనివాస్ సర్వయ్య రమేష్ తమ తల్లిదండ్రులు బిక్షం మరియు మంగమ్మ జ్ఞాపకార్థం పేదల కు దివ్యాంగులకు ఆటో డ్రైవర్లకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ చిప్పలపల్లి పుల్లయ్య దోమల బాలశౌరి కొర్ర పీకల ఆజ్మీర్ ఆ రమేష్ అమరబోయిన తిరుపతయ్య గంట సంపత్ కుమార్ పెంటయ్య రమేష్ అభిరామ్ సంక్షేమ సంఘం నేత పెరుగు సైదులు యనమల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఫాదర్ ప్రవీణ్ కుమార్ అన్ని సమాధుల వద్ద ప్రార్థన నిర్వహించారు మృతుల ఆత్మరక్షణకై ప్రార్థించి ఆశీర్వదించారు చినుముల లక్ష్మి క్రైస్తవ సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

పాఠశాలలో జరిగిన ఘటన విషయాన్ని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తాం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్

బోనకల్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని గత నెల 31 వ తారీఖున గురుకుల పాఠశాల తరగతి గదుల్లో స్లాబ్ సీలింగ్ పెచ్చులు ఊడిపడి ఇద్దరు బాలికలు గాయపడిన సంఘటన తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, జిల్లా





సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఘటన జరిగిన విషయాన్ని పాఠశాల సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో అన్ని తరగతి గదులలో స్లాబ్ పేచ్చులు ఊడుతున్న పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. బాలికల భద్రతకు సంబంధించిన పరిస్థితులను, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ ఘటనపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. బాలికల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలో అవసరమైన మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని అన్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు మరీదు శ్రీను, బోయినపల్లి నరేష్ తదితరులు ఉన్నారు.

దశాబ్దాల సమస్యకు పరిష్కారం.
పాలేరు బస్టాండ్‌కు కొత్త రూపం



పాలేరు ఆర్.సీ నవంబర్02 ప్రజా జ్యోతి కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని బస్టాండ్‌లో ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గతంలో వర్షం కురిసినప్పుడల్లా బస్టాండ్ ప్రాంగణమంతా బురదమయంగా మారడంతో ప్రయాణికులు నడవడానికి సైతం తీవ్ర ఇబ్బందులు పడేవారు. బస్టాండ్‌లో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి బస్సుల రాకపోకలకు కూడా ఆటంకంగా మారాయి. కొన్ని సందర్భాల్లో బస్టాండ్‌లోకి బస్సులు వెళ్లలేని పరిస్థితి ఏర్పడటంతో రోడ్డుపైనే బస్సులను నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవాల్సి వచ్చేది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకున్న పాలేరు సర్పంచ్ భానోత్ నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్టాండ్ అభివృద్ధి ఆవశ్యకతను ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వారి విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి బస్టాండ్ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపారు. మంత్రి పొంగులేటి ఆదేశాలతో చేపట్టిన అభివృద్ధి పనుల ద్వారా పాలేరు బస్టాండ్‌కు సరికొత్త రూపు వచ్చింది. దీర్ఘకాలంగా ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్న సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలకవర్గ సభ్యులు అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు.

మండల ప్రజల సమస్యల పరిష్కార వేదికగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం.



కారేపల్లి, నవంబర్ 2, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ఆదివారం నూతన కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పార్టీ కార్యాలయం వివిధ పనులు, తమ సమస్యలు కోసం వచ్చే మండల ప్రజలకు వారి సమస్యల పరిష్కార వేదిక గా నిలుస్తుందని, ప్రభుత్వానికి ప్రజలకు పార్టీ కార్యాలయం వారధి గా ఉంటుందని అన్నారు, మండల ప్రజలకు ఒక చిరునామాగా ఉంటుందని అన్నారు, మండల ప్రజలు వారి సమస్యలను నేరుగా కార్యాలనుకొచ్చి తిరపగలరని వాటి పరిష్కారం కొరకు స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ సూచన సలహాల మేర పరిష్కారం కొరకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ) నాయకులు గుగులోత్ భీముడు నాయక్, మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరావు, మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన ఉమశంకర్, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు కడియాల సుధాకర్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు తాజుద్దీన్,మండల పార్టీ సమన్వయకర్త వాంకుడోత్ గాంధీ, ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షులు నునవత్ సాయి కిరణ్,మైనారిటీ సెల్ నాయకులు షఫీ, భూక్యా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై కాంగ్రెస్ కసరత్తు.. రేసులో ఉన్నది వీరే!

హైదరాబాద్ : తెలంగాణలో నవంబర్ 14తో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దీంతో అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సందడి మొదలైంది. సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని మూడు స్థానాలను భర్తీ చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ మాదిగ, బీసీ, ఓసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే అంశంపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే పలువురు నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ పదవుల సందడి మొదలైంది. నవంబర్ 14తో ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. పదేళ్ల పాటు పార్టీ కోసం పనిచేసిన నేతలు ఇప్పుడు ఈ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశం కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. మూడు స్థానాల్లో ఒకటి ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి కేటాయించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ రేసులో దొమ్మాటి సాంబయ్య, నాగరిగారి ప్రీతమ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరోవైపు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, చారుకొండ వెంకటేష్, కూడా తమ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇక ఓసీ కోటాలో బ్రాహ్మణ సామాజికవర్గానికి అవకాశం కల్పించాలనే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వర్గం నుంచి హార్కర వేణుగోపాల్ పేరు ప్రధానంగా వినిపిస్తుండగా.. దయాసాగర్ పేరు కూడా చర్చలో ఉంది.మరోవైపు బీసీ సామాజికవర్గం నుంచి భారీగా ఆశావహులు ఉన్నారు. పద్మశాలి వర్గానికి అవకాశం దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ రేసులో ఈరవత్రి అనిల్, కైలాష్ నేత, సంగీశెట్టి జగదీశ్వర్, జక్కని అనితతో పాటు మరికొందరి పేర్లు వినిపిస్తున్నాయి. యాదవ సామాజికవర్గం నుంచి చరణ్ కౌశిక్ యాదవ్, లోకేష్ యాదవ్, లింగం యాదవ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. మహిళా ప్రాతినిధ్యం కోణంలో సునీత రావు పేరు వినిపిస్తోంది.మొత్తంగా మూడు ఎమ్మెల్సీ స్థానాల భర్తీలో సామాజిక సమీకరణాలే కీలకం కానున్నాయి. పదవులు దక్కని నేతలకు ఏఐసీసీ కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం కల్పించే అంశం కూడా చర్చకు వస్తోంది. అయితే చివరకు కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి అవకాశం కల్పిస్తుందనేది ఉత్కంఠగా మారింది

సిటీ మధ్యలో రియల్ జోరు

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. అయితే ఒకప్పుడు రియల్ ఎస్టేట్‌కు కేంద్ర బిందువైన సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ జోరు కనబరుస్తోంది. పూర్వ వైభం దిశగా వడి వడిగా అడుగులు వేస్తోంది. పాత ఇళ్ల స్థానంలో కొత్త ఆకాశ హర్మ్యాలు వెలుస్తున్నాయి. ఆకాశాన్ని తాకేలా భవనాలతో అందరి చూపుని ఆకర్షిస్తోంది.దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ముందు వరుసలో ఉంటుంది. నగరం నలుమూలల విస్తరిస్తూ మల్టీనేషనల్ కంపెనీలను ఆకర్షిస్తోంది. అయితే, ఒకప్పుడు వ్యాపార, వాణిజ్య, నివాస, ఉపాధి కేంద్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ ఫోకస్‌లోకి వచ్చింది. మళ్లీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తోంది. బషీర్‌బాగ్, సైఫాబాద్ వంటి ప్రాంతాల్లో ఆకాశ హర్మ్యాలు వెలిశాయి. ఎత్తయిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ భవనాలు నిర్మితమవుతున్నాయి. బేగంపేట విమానాశ్రయం తరలింపు, ట్రాఫిక్ సమస్యల వంటి వివిధ కారణాలతో ఈ ప్రాంతం శోభ తగ్గినా.. ప్రస్తుతం పాత భవనాల పునర్నిర్మాణం, పరిశ్రమల భూముల వినియోగంలో మార్పుల ద్వారా సరికొత్త రియల్ ఎస్టేట్ రంగును సంతరించుకుంటోంది. లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు, ఆకాశహర్మ్యాల నిర్మాణాలు జోరందుకుంటున్నాయి.నగరంలోని కోర్ సిటీలో ఖాళీ స్థలాల లభ్యత దాదాపు శూన్యం కావడంతో డెవలపర్లు రీ–డెవలప్మెంట్ నమూనాపై దృష్టి సారించారు. ఒకప్పుడు ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న పరిశ్రమలను బయటకు తరలించే క్రమంలో, ప్రభుత్వం ఆ భూముల కేటగిరీని నివాస ప్రాజెక్టులకు మార్చడంతో భారీ ప్రాజెక్టులకు మార్గం సుగమమైంది. పాత ఐదంతస్తుల భవనాలు, ఫ్యాక్టరీలు, స్టూడియోలను కూల్చివేసి వాటి స్థానంలో 20 నుంచి 50 అంతస్తుల భారీ నివాస కాంప్లెక్స్‌లను నిర్మిస్తున్నారు. పంజాగుట్ట, బేగంపేట, అబిడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, సోమాజిగూడ, కవాడిగూడ, వీఎస్‌టీ, గోల్కొండ చౌరస్తాలలో భారీ హైరైజ్ ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి.ఐటీ కారిడార్‌తో పోలిస్తే సెంట్రల్ హైదరాబాద్‌కు ఉన్న మౌలిక సదుపాయాలే దీని పునరుజ్జీవనానికి ప్రధాన కారణం. బస్సు, ఎంఎంటీఎస్ రైలు, మెట్రో కనెక్టివిటీ అందుబాటులో ఉండడం ప్లస్ పాయింట్. కేవలం 20 నుంచి 30 నిమిషాల్లో ప్రైవేట్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా గచ్చిబౌలి, హైటెక్ సిటీలకు చేరుకునే సౌలభ్యం ఉంది. నగరంలోనే అత్యుత్తమ విద్యా సంస్థలు, కార్పొరేట్ హాస్పిటళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, హుస్సేన్ సాగర్ వంటి పర్యాటక ప్రాంతాలు సమీపంలోనే ఉన్నాయి.తరతరాలుగా సెంట్రల్ హైదరాబాద్‌లోనే నివసిస్తున్న వ్యాపారవేత్తలు, ఉద్యోగుల కుటుంబాలు తమ నివాసాలను నూతన జీవనశైలికి తగ్గట్టుగా అప్ గ్రేడ్ చేసుకోవాలని కోరుకుంటున్నారు. ఇన్నాళ్లూ సెంట్రల్ హైదరాబాద్‌లో లగ్జరీ అపార్ట్మెంట్లు లేక ఐటీ కారిడార్ వైపు వెళ్లిన వారు, ఇప్పుడు కోర్ సిటీలోనే అందుబాటులోకి వస్తున్న ఆధునిక ప్రాజెక్టులను ఎంచుకుంటున్నారు.